సింగిల్ టు డబుల్

గజ్వేల్ నుంచి రాయపోల్, దౌల్తాబాద్‌కు వెళ్లే మార్గంలో గతంలో సింగిల్ వరుసలో ఉన్న రోడ్డు

గజ్వేల్, జూన్ 30 : సమైక్య రాష్ట్రంలో సింగిల్‌వ రోడ్లు కనిపించేవి. నిర్వహణ లేక రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రహదారులకు మహర్దశ పట్టింది. గత ప్రభుత్వాల హయాంలో మరమ్మతులకు నోచుకొని రోడ్లు నేడు రెండు వరుసలతో డివైడర్ నిర్మాణం, వాటి మధ్యలో అందమైన మొక్కలు కనిపిస్తున్నాయి. గజ్వేల్ నుంచి జాలిగామ మీదుగా రాయపోల్, దౌల్తాబాద్ వెళ్లే మార్గం నేడు డబుల్ రోడ్డుగా దర్శనమివ్వడంతో ప్రయాణికులు సాఫీగా వెళ్తున్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్‌లోని అన్ని రోడ్లను రెండు వరుసలుగా మార్చడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గజ్వేల్ నుంచి రాయపోల్, దౌల్తాబాద్‌కు వెళ్లే మార్గంలో ప్రస్తుతం రెండు వరుసలుగా మారిన రోడ్డు

పెట్టుబడి సంబురం

- నాలుగో రోజు 2,80,104 మంది కర్షకులకు రైతుబంధు
- రూ.203.16 కోట్ల సాయం అందజేత
- రైతుల ఖాతాల్లో నగదు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

తేదీ	ఎకరాలు	రైతులు	జమ చేసిన డబ్బులు రూ.
26.06.2023	ఎకరం	1,16,244	రూ.30,95,94,902
27.06.2023	రెండెకరాలు	1,97,646	రూ. 91,52,39,264
28.06.2023	మూడెకరాలు	2,49,411	రూ.152,85,81,790
30.06.2023	నాలుగెకరాలు	2,80,104	రూ.203,16,86,527
	మొత్తం	8,43,405	రూ478,51,02,483

సిద్దిపేట, జూన్ 30 : రైతులకు ప్రతి పంటకు ప్రభుత్వం రైతు బంధు పథకం ద్వారా అందించే పంట పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం ఈ నెల 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. ఇందులో భాగంగా రెండు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. సోమవారం ఎకరంలోపు ఉన్న రైతుల ఖాతాల్లో, మంగళవారం రెండోరోజు రెండెకరాలోపు ఉన్న రైతుల ఖాతాల్లో , బుధవారం మూడెకరాలలోపు ఉన్న రైతుల ఖాతాల్లో, శుక్రవారం నాలుగెకరాలు ఉన్న రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి డబ్బులను జమ చేసింది.

ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులతో డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి

ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ విరమణ

దుబ్బాక టౌన్, జూన్ 30: దుబ్బాక బస్ డిపో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉద్యోగులు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్యగౌడ్, ఏడీసీ మహమ్మద్ మజర్‌అలీ, కండక్టర్ టి.ఎన్.చారి, డ్రైవర్ యాదగిరిగౌడ్ ఉద్యోగ విరమణ పొందగా వారిని దుబ్బాక ఇన్‌చార్జి, సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-4కు ఏర్పాట్లు పూర్తి

బెజ్జంకి/హుస్నాబాద్, జూన్ 30 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, సత్యసాయి గురుకుల పాఠశాలల్లో శనివారం జరిగే గ్రూప్-4కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్లు హర్జిత్‌కౌర్, సంపత్‌కుమార్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో 336, సత్యసాయి గురుకుల పాఠశాలలో 4430 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో గ్రూప్-4కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ గియాసున్నీసాబేగం తెలిపారు. హుస్నాబాద్‌లోని పాలిటెక్నిక్ కళాశాల, సంఘమిత్ర బీఈడీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్ కళాశాలలు, సీవీరామన్ స్కూల్, సెయింట్ జోసెఫ్, టీఎస్ మోడల్ స్కూల్‌లో సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు

సాయిచంద్ మృతి తీరనిలోటు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక టౌన్, జూన్ 30 : తన గానంతో మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన సాయిచంద్ మరణం తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో సాయిచంద్ స్వగృహంలో కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయిచంద్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసిందన్నారు. కవి, గాయకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి సాయిచంద్ అని, పేదలకు మేలు జరగాలని తపించే నాయకుడిని తెలంగాణ కోల్పోయిందన్నారు. సాయిచంద్ ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిబద్ధత గల నాయకుడు, కళాకారుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. తన ఆట పాటలతో ప్రతి కార్యక్రమంలో ప్రజల్లో చైతన్యం తెచ్చిన గొప్ప గాయకుడని కొత్త ప్రభాకర్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి ఎక్కడ సభలు, సమావేవాలు నిర్వహించిన సాయిచంద్ ఆటపాటలే ఉండేవన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఎంతో సుపరిచితుడిగా పేరు తెచ్చుకున్నాడని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సాయిచంద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరారు. ఎంపీ వెంట దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ ఆసయాదగిరి, నాయకులు కరికె శ్రీనివాస్, వనం రమేశ్, రాజమహేందర్‌రెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

గజ్వేల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

గజ్వేల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, జూన్ 30: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, గాయకుడు సాయిచంద్ మృతికి సంతాపం తెలుపుతూ గజ్వేల్ పట్టణంలో శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ ఇందిరాపార్కు చౌరస్తా మీదుగా తిరిగి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌ల అందజేత

రాయపోల్, జూన్ 30: దౌల్తాబాద్ మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం మండల విద్యాధికారి నర్సవ్వ ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ను అభ్యసించే పేద విద్యార్థులకు వంద శాతం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ బసవరాజ్, మండల కేంద్రం సిబ్బంది శేఖర్, పెంటయ్య, సీఆర్‌పీలు నగేశ్, చంద్రమౌళి, కుమార్, రాజు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను అందజేస్తున్న మండల విద్యాధికారి నర్సవ్వ